# చెన్నారెడ్డి ఎంక్లేవ్‌లో తీరిన రోడ్డు కష్టాలు





- నూతన తారు రోడ్డును నిర్మించిన బిల్డర్ యాదవ రెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు
- బిల్డర్ యాదవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్కో దుప్పల్ సర్కిల్ పరిధిలోని చెన్నారెడ్డి ఎంక్లేవ్ ప్రధాన రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా ఈ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రయాణికులకు తీవ్ర నరకాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో హరిహర గ్రూప్ గేటెడ్ కమ్యూనిటీల మేనేజింగ్ కమిటీ సభ్యులు రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ అధికారులతో పాటు, మాజీ మేయర్ అమర్ సింగ్, స్థానిక బిల్డర్ యాదవ రెడ్డికి విన్నవించారు.కాలనీ వాసుల ఇబ్బందులను గమనించిన యాదవ రెడ్డి తక్షణమే స్పందించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సొంత ఖర్చులతో నూతన తారు మిశ్రమంతో రోడ్డు పనులు పూర్తి చేయించారు. నూతనంగా నిర్మించిన ఈ రహదారిని శుక్రవారం ప్రారంభించారు. రోడ్డు సమస్యను పరిష్కరించినందుకు గాను మాజీ మేయర్ అమర్ సింగ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు కలిసి యాదవ రెడ్డిని ఘనంగా అభినందించి సన్మానించారు. అనంతరం యాదవ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో ఇంకా పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను, మాజీ మేయర్ అమర్ సింగ్‌ను కోరారు. రహదారి నిర్మాణం వల్ల కాలనీ వాసుల రవాణా కష్టాలు తీరాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి విరాధ్య సెక్రటరీ సైదులు గౌడ్, చైర్మన్ సంజీవ్, ట్రెజరర్ సతీష్, సాయి ఆనందమయి ప్రెసిడెంట్ డాక్టర్ అశోక్, సెక్రటరీ చేతన, సాయి సౌఖ్య సెక్రటరీ నాగరాజు, హరిహర గ్రూప్ గేటెడ్ కమ్యూనిటీ మాజీ సెక్రటరీలు భూపాల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కమ్యూనిటీ సభ్యులు రమేష్ రెడ్డి, తిరుమలేష్, వేణు రెడ్డి, మురళీధర్, సరోత్తమ్, ప్రసాద్, సత్యనారాయణ, చంద్రశేఖర్, మధు,, కాలనీ వాసులు తదితరు లు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పాలేరు వ్యాప్తంగా హాజరుకానున్న 2502 మంది విద్యార్థులు




**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 14 నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగనున్నాయి.పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మొత్తం 2502 మంది పరీక్షలు వ్రాసేందుకు సిద్ధంగా ఉన్నారు.

**తిరుమలాయపాలెంలో...**

తిరుమలాయపాలెం మండలంలో అధికారులు నాలుగు పరీక్ష కేంద్రాలను కేటాయించారు.ఈ కేంద్రాల్లో మొత్తం 459 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు వ్రాయనుండగా తిరుమలాయపాలెం కేంద్రంలో 124 మంది,పిండిప్రోలు కేంద్రంలో 102 మంది,బీరోలు కేంద్రంలో 96 మంది,సుబ్లేడు కేంద్రంలో 134 మంది విద్యార్థుల చొప్పున పరీక్షలకి హాజరుకానున్నారు.

**కూసుమంచిలో...**

కూసుమంచి మండలంలో 3 పరీక్ష కేంద్రాలను అధికారులు సిద్ధం చేయగా ఈ కేంద్రాల్లో మొత్తం 493 మంది విద్యార్థులు పరీక్షలకి హాజరుకానున్నారు.కూసుమంచి ఏ కేంద్రంలో 178 మంది,బి కేంద్రంలో 190, సి కేంద్రంలో 125 మంది విద్యార్థులను కేటాయించారు.కాగా మండల విద్యాధికారి రాయల వీరస్వామి పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం హాల్ టికెట్లు పంపిణీ చేశారు.

**నేలకొండపల్లిలో...**

నేలకొండపల్లి మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.మొత్తం 428 మంది విద్యార్థులు పది పరీక్షలకి హాజరవ్వనున్నారు.ప్రభుత్వ పాఠశాలలో 177 మంది,సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 150 మంది, చెరువు మాధారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 101 మంది విద్యార్థులు పరీక్షలకి సిద్ధమయ్యారు

**ఖమ్మం రూరల్ లో...**

ఖమ్మం రూరల్ మండలంలో మొత్తం 6 పరీక్ష కేంద్రాలను అధికారులు సిద్ధం చేయగా మొత్తం 1122 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధమయ్యారు.గొల్లగూడెంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 210 మంది,ఏదులాపురం ఉన్నత పాఠశాలలో 270 మంది,జలగం నగర్ ఉన్నత పాఠశాలలో 142 మంది,కేజీబివిలో 240 మంది,కారుణ్య విద్యా భవన్ లో 231 మంది,తల్లంపాడు ఉన్నత పాఠశాలలో 79 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

ఈ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లుగా అధికారులు వెల్లడించారు.విద్యార్థులకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లోత్రాగు నీటి వసతి,వైద్య సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను కల్పించారు.పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష అయిపోయేంత వరకు జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.కాగా పరీక్ష కేంద్రాలను ఆయా మండలాల మండల విద్యాధికారిలు సంబంధిత సిఎస్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

# అనాలిసిస్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ







- సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యం సాధించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు డీటీసీ డి.ఎస్.పి శ్రీనివాసులు వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) కాన్ఫరెన్స్ హాల్‌లో సీడీఆర/ఐపీడీఆర్ అనాలిసిస్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సి సి టి ఎన్ ఎస్ పోలీస్ కానిస్టేబుళ్లు, సీఐ రైటర్లు, ఎస్ డి పి ఓ రైటర్లు కు ఆధునిక దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శిక్షణలో భాగంగా సీడీఆర్ (కాల్ డీటెయిల్ రికార్డు), ఐపీడీఆర్ (ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటెయిల్ రికార్డు) విశ్లేషణ విధానాలు, నేర విచారణలో వీటి ప్రాధాన్యత, అనుమానితుల కాల్ డేటా విశ్లేషణ, ఇంటర్నెట్ వినియోగం ఆధారంగా నేరస్తులను గుర్తించే పద్ధతులు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతంగా, ఖచ్చితంగా ఎలా నిర్వహించాలి అనే విషయాలపై కూడా సిబ్బందికి ప్రాక్టికల్, కేస్ స్టడీస్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ నేటి కాలంలో నేరాలు ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని జరుగుతున్నందున పోలీస్ సిబ్బంది కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సీడీఆర్, ఐ పి డి ఆర్ విశ్లేషణ వంటి పద్ధతులు నేరస్తులను త్వరగా గుర్తించడానికి, కేసులను త్వరితగతిన ఛేదించడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ వెంకట్ , ఐటిసిటి ఎస్ఐ మీనాక్షి , నవాబు పేట్ ఎస్ఐ పుడ్లిక్ , ఐటిసిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం ఎస్ గుల్షన్ బ్రదర్స్, ఎం ఎస్ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు. దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు, ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ ప్రసన్న లక్షి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంప్



**రామారెడ్డి రాజముద్ర న్యూస్:** రామరెడ్డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఉప్పల్ వాయి గురుకుల పాఠశాలలో క్యాంపు నిర్వహించడం జరిగింది . ఈ క్యాంపులో 22 మంది సిక్ చిల్డ్రన్ కి రక్త పరీక్షలు నిర్వహించడం వాళ్లకి తగిన చికిత్స హెల్త్ సిబ్బందిచే ఇవ్వడం జరిగింది . 100 స్టూడెంట్స్ కి హిమోగ్లోదన్ పరీక్ష ను రక్తహీనత కోసం ఆర్ బి ఎస్ కే సిబ్బంది పరీక్ష చేశారు. అందులో ఎనిమిది మందికి ఎనీమియా చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్, ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతి బాబు, ఆర్బిఎస్కె వైద్య సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**రాజముద్ర న్యూస్, మంథని, మార్చి 13:** శుక్రవారం మంథని మున్సిపాలిటీలో నూతనముగా ఎన్నికైన పాలక వర్గ సభ్యుల మొదటి సాధారణ సమావేశమునకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొనడం జరిగినది. మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అద్యక్షతన, మున్సిపల్ కమిషనర్ N.మనోహర్ నిర్వహించిన సాధారణ సమావేశములో పాలక వర్గ సభ్యులకు మంథని పట్టణ అభివృద్ధి పనుల గురించి దిశ – నిర్దేశ్యము చేశారు. వార్డుల వారిగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వారి సలహాలు సూచనలతో ప్రణాళిక తయారు చేసి వార్డుల యందు సమస్యలను పరిష్కరించుకోవాలని మంథని పట్టణ అభివృద్ధి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమములో అవసరమగు ముఖ్య అంశాలు పారిశుధ్య, త్రాగునీటి, వీధి దీపాలు, మొక్కలు పెంపకం, చలివేంద్రాలు ఏర్పాటు మొదలగు వివిధ అంశాల మీద చర్చించి ఆమోదించడం జరిగింది. తదుపరి మెప్మా విభాగములో SHGs మెంబర్స్ స్వయంగా పనికి రాని వస్తువులతో తాయారు చేసిన సృజనాత్మక వస్తువులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచీడి రాజు గౌడ్, స్రవంతి మద్దికట్ల, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి ,యేల్లంకి వంశీధర్ లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు తదితరులు పాల్గొన్నారు.

